నిరసనలు.. ధర్నాలు

జిల్లా కలెక్టరేట్ ప్రాంతం నిరసనలు, ధర్నాలతో దద్దరిల్లింది. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కలెక్టరేట్ ముందు నిరసనలు.. ధర్నా కార్యక్రమాలు జరిగాయి. ప్రజా సంఘాలు, కార్మిక పార్టీల ఆధ్వర్యంలో వరుస కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపిస్తూ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనలు చేపట్టారు.

– సిరిసిల్లటౌన్



ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యమివ్వాలి

డబుల్ బెడ్రూం డ్రాలో పేర్లు వచ్చి ఇళ్లు దక్కని వారికి ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యమివ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. బాధితులకు ప్రభుత్వం కొత్తగా నివేశ స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. అర్హులందరికీ ప్రభుత్వం అండగా ఉండి ఇందిరమ్మ ఇళ్లు అందించాలన్నారు. గతంలో అనర్హులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్స్‌పై దర్యాప్తు చేయించి అర్హులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, అన్నల్ దాస్ గణేశ్, సూరం పద్మ , బెజిగం సురేశ్. మోర తిరుపతి, నల్ల బాలు, దాసరి రూప, గట్ల సప్న తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



ఆశాలకు గతంలో చేసిన లెప్రసీ, పల్స్ పోలియో, ఇతర సర్వేలకు సంబంధించిన పెండింగ్ డబ్బులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేని మంజుల కోరారు. ఆశాల సమస్యల పరిష్కారం కోరుతూ..కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. గతంలో సర్వేలకు సంబంధించిన పెండింగ్ డబ్బులను ఇవ్వకుండా మళ్లీ సర్వేలు చేయాలని చెప్తున్నారన్నారు. ఇప్పటికైనా కలెక్టర్, సంబంధిత అధికారులు పెండింగ్ సర్వేలకు సంబంధించి డబ్బులను వెంటనే అందించాలన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి , యూనియన్ జిల్లా కార్యదర్శి జయశీల , చంద్రకళ , కస్తూరి, గీత, శాంత, లావణ్య, చంద్రకళ, వరలక్ష్మి ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ పెంచాలి



దివ్యాంగుల పింఛన్ పెంపుపై ప్రభుత్వం హామీ నిలబెట్టుకోవాలని జిల్లా దివ్యాంగ సమితి అధ్యక్షుడు మాదాసు రాజేశ్ కోరారు. తమ సమస్యలు పరిష్కారం కోరుతూ.. కలెక్టరేట్‌కు వచ్చారు. దివ్యాంగులకు రూ. 6వేలు పింఛన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, ఏటా బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీచేయాలని, అర్హులైన దివ్యాంగులకు ఉపాధికి సబ్సిడీ రుణాలు అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లలో తమకు ప్రత్యేక కోటాను విధించి నివేశన గృహాలు అందించాలని కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు మంగళవారపు రాజేందర్, మామిడాల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాల తరగతి గది నిర్మాణం పిల్లర్ల వరకే పూర్తయింది. రెండేళ్ల క్రితం పాత తరగతి గది కూల్చి, కొత్త గది నిర్మాణం చేపట్టారు. దీంతో ఒకే గదిలో ఐదు తరగతులు నిర్వహిస్తున్నారు. పాత గది అలాగే ఉన్న బాగుండేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. కొత్త గది నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
నాగరాజు, ఏఈ, సెల్‌నెంబర్: 7093668083

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

క్లుప్తంగా

ఐక్యతతో హక్కులు సాధించుకోవాలి



మాట్లాడుతున్న రాగుల రాములు

సిరిసిల్లటౌన్: మాలలహక్కుల సాధనకు చేపట్టిన సింహగర్జన సభలో మాలలు సత్తాచాటారని మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఐక్యతతో హక్కులు సాధించుకోవాలన్నారు. లక్షలాదిగా తరలివచ్చిన సామాజికవర్గ బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. రమేశ్, లింబాద్రి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి సదరం క్యాంపు

సిరిసిల్ల కల్చరల్: సదరం క్యాంపును ఈనెల 9 నుంచి నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి పర్యవేక్షణ అధికారి ఎం. లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9, 12, 20, 30 తేదీల్లో ఆయా విభాగాల్లో వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నారన్నారు. అర్హులైన దివ్యాంగులు మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకుని సంబంధిత మెడికల్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆస్పత్రిలో హాజరుకావాలన్నారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల కల్చరల్: జిల్లాలో డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు టాస్క్‌కేంద్రంలో ఈనెల 9 నుంచి ప్రారంభమయ్యే సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ ఇన్‌చార్జి గూడూరి నిశాంత్ తెలిపారు. ఆసక్తిగల యువతీ, యువకులు జిల్లా గ్రంథాలయ భవనం మొదటి అంతస్తులో ఉన్న టాస్క్‌కేంద్రంలో సంప్రదించాలన్నారు. శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 95333 08928 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న దేవయ్య, తదితరులు

కోనరావుపేట: మండలంలోని పల్లిమక్తలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయానికి సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల (సార)దేవయ్య రూ. 26,016, పొలాస (మల్యాల) అంజయ్య రూ.25,016, పల్లిమక్త గ్రామానికు చెందిన అలిపిరి మల్లారెడ్డి రూ.10,016, పంచాయతీ కార్యదర్శి నాయిని రాజు రూ.8వేల విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అలిపిరి ఆనందం, కోశాధికారి జిన్న అనిల్, ఏఎంసీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సీఆర్‌టీ బయోసైన్స్, సీఆర్‌టీ హిందీ సబ్జెక్టులు బోధించేందుకు విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ శకుంతల కోరారు. జిల్లాకు చెందిన ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



బొప్పాపూర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: రైతులకు రుణమాఫీ చేయడంపై మండలంలోని రాచర్లబొప్పాపూర్ మార్కెట్ కమిటీ ఆవరణలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులు క్షీరాభిషేకం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు రాంరెడ్డి, చిన్న లక్ష్మి, రాజేందర్, నారాయణ రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



బోయినపల్లి: ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10 వేల వేతనం అందించాలని మిడ్‌డే మీల్స్ జిల్లా ప్రధానకార్యదర్శి మీసం లక్ష్మణ్ పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కాలె నారాయణరెడ్డితో పాటు ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలుచేయాలన్నారు. సిలిండర్, కోడిగుడ్లు తదితర సరుకులు, డ్రెస్‌కోడ్ ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే జనవరి నుంచి సమ్మెకు దిగుతామన్నారు. ఇక్కడ పోచవ్వ, కవిత, రెడ్డి అశోక్, నర్సన్న, లక్ష్మి, రజిత, మమత, రాజవ్వ, తదితరులున్నారు.

'ఆగయ్యపై ఆరోపణలు సరికాదు'



ఎల్లారెడ్డిపేట : మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యపై కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు సరికాదని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ అందె సుభాశ్ అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. ఆగయ్యపై అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలన్నారు. కాంగ్రెస్ ఆచరణకు నోచుకోని హామీలిచ్చి వాటిని అమలుచేయడం లేదని విమర్శించారు. పార్టీ జిల్లా నాయకుడు బొల్లి రామ్మోహన్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు ఎడ్ల సందీప్, పందిర్ల పర్శరాములుగౌడ్, నర్సింలు, లక్ష్మణ్, బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రావు, శివరామకృష్ణ, బ్రహ్మచారి, దేవేందర్,దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టు చేసి విజయోత్సవాలా ?

తంగళ్లపల్లి: దీక్షా దివస్ విజయవంతం చేయడం ఓర్చుకోలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ నాయకులపై అక్కసు వెల్లగక్కుతున్నారని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, జిల్లా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ బీసీ జిల్లా నాయకుడు బొల్లి రామ్మోహన్ అరెస్టు వెనుక కేకే.మహేందర్‌రెడ్డి హస్తం ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులు నీతులు చెబుతున్నారని, రేషన్ డీలర్ల నియామకంలో అవకతవకలు చేసి డబ్బులు దండుకున్న విషయం అందరికీ తెలుసన్నారు. బీఆర్‌ఎస్ నాయకులను అక్రమ అరెస్టులు చేసి కాంగ్రెస్ నాయకులు విజయోత్సవాలు జరుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సిలివేరి చిరంజీవి, నక్క కొమురయ్య, కొయ్యడ రమేశ్, కరికెవేని కుంటయ్య, గుండు ప్రేమ్‌కుమార్, రాజన్న, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల ప్రయోజనాలకు ప్రాధాన్యం

కోనరావుపేట: ఖాతాదారుల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని కోనరావుపేట కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ రఘునాథశర్మ అన్నారు. మండలంలోని మామిడిపల్లిలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సహకార బ్యాంక్‌లో ఇతర బ్యాంకుల కంటే అత్యధికంగా 7.60 శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్లకు 8.10 శాతం వడ్డీని అందిస్తున్నట్లు తెలిపారు. బంగారు అభరణాలపై గ్రాముకు రూ. 4,900 చొప్పున గరిష్ఠంగా రూ. 20 లక్షల వరకు అందిస్తున్నట్లు చెప్పారు. సింగిల్‌విండో డైరెక్టర్ కిషన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవి, శ్రీనివాస్, ప్రేమ్‌చంద్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

వీర్నపల్లి: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల క్రీడాపోటీలు నిర్వహించారు. మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్ క్రీడా పోటీలను సోమవారం ప్రారంభించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, పలు పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం వివిధ క్రీడాపోటీలు నిర్వహించారు. వల్లంపట్ల, ఇల్లంతకుంట, గాలిపెల్లి, కందికట్కూర్, పెద్దలింగాపూర్‌తోపాటు పలు పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం. ప్రేమలత, దూసగోవర్ధన్, పావని, పీఈటీలు సానబాబు, సాబీర్, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ



వేములవాడ: హన్మకొండలో ఈనెల 1న జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో వేములవాడకు చెందిన కుంగ్‌ఫూ విద్యార్థులు ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించినట్లు మాస్టర్ గగ్గూరి దివ్య సోమవారం తెలిపారు. 18 మంది విద్యార్థులు పాల్గొనగా 13 మంది బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. వీరిలో సీనియర్ విభాగంలో గగ్గూరి హంసిని, జూనియర్ విభాగంలో మాన్విత, వెపన్ నాంచాక్స్ విభాగంలో రోష్ని ప్రథమ స్థానం సాధించగా, రిష్మిక, శ్రీవర్ణిక గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. జూనియర్స్ విభాగాల్లో అక్షర, భవ్యశ్రీ ద్వితీయ స్థానంలో, చరణ్య, శ్రీవైష్ణవి, నక్షత్ర టీం కటాస్ విభాగంలో ప్రథమ స్థానం, ఆరాధ్య, శ్రీకృతిక, శ్రీవిధిష టీం కటాస్‌లో ద్వితీయ స్థానం సిల్వర్ మెడల్స్ సాధించారన్నారు.

5 నుంచి గీతా జయంత్యుత్సవాలు



కరపత్రం ఆవిష్కరిస్తున్న సమితి కార్యకర్తలు

సిరిసిల్ల: గీతాప్రచార సమితి ఆధ్వర్యంలో ఈనెల 5నుంచి గీతా జయంత్యుత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. వస్త్ర, వ్యాపార సంఘం భవనంలో సోమవారం కరపత్రం ఆవిష్కరించారు. గాంధీనగర్‌లోని రుక్మిణీ విఠలేశ్వర స్వామి, హనుమాన్ మందిరంలో రోజూ ఉదయం 8 నుంచి 9.30 వరకు భజనలు, ప్రవచనాలు ఉంటాయని సమితి అధ్యక్ష, కార్యదర్శులు కోడం నారాయణ, జనపాల శంకరయ్య తెలిపారు. సాయంత్రం 5.30 నుంచి 8 గంటల వరకు ప్రవచన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అంకారపు కృష్ణహరి, గజ్జెల్లి రాంచంద్రం, వేముల బక్కయ్య, జక్కని రమేశ్, మెరుగు లక్ష్మణ్, రాపెల్లి ముకుందం, తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేత



వంశీకృష్ణకు నియామకపత్రం అందిస్తున్న ఆర్.కృష్ణయ్య

వేములవాడరూరల్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వంగ వంశీకృష్ణను నియమించారు. మండలంలోని చెక్కపల్లికి చెందిన వంగ వంశీకృష్ణకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నియామకపత్రాన్ని సోమవారం అందజేశారు. జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్, కార్యదర్శి అజయ్, జిల్లా బీసీ యువజన విభాగం అధ్యక్షుడు వినోద్ ఉన్నారు.

విజయవంతం చేయాలి



ముస్తాబాద్: సీఎం కప్ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఎంఈవో నిమ్మ రాజిరెడ్డి కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సీఎం కప్ క్రీడల నిర్వహణపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈనెల 7, 8న గ్రామస్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించాలన్నారు. 10నుంచి 12 వరకు మండల స్థాయిలో క్రీడాపోటీలు జరుగుతాయన్నారు. ఎంపీడీవో బీరయ్య, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి



సిరిసిల్ల టౌన్ : మాట్లాడుతున్న చొప్పదండి ప్రకాశ్



తంగళ్లపల్లి : మాట్లాడుతున్న ప్రవీణ్ జే టోని

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌పై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ అన్నారు. సోమవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ నేత బొల్లి రామ్మోహన్ అరెస్టుకు కే.కే.మహేందర్‌రెడ్డి, విప్ ఆది శ్రీనివాస్ కారణమని చెప్పడం మానుకోవాలన్నారు. అనవసరంగా పార్టీ నేతలపై నిందలు వేస్తే సహించబోమన్నారు.సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, నాయకులు వైద్య శివప్రసాద్, ఆడెపు చంద్రకళ, కత్తెర దేవదాసు, భీమారం శ్రీనివాస్, బొప్ప దేవయ్య, నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్,రాగుల జగన్, యెల్లె లక్ష్మీనారాయణ, కుడిక్యాల రవికుమార్, ఎల్లప్ప, నక్క నర్సయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ అనుచరులు చేసిన ప్రభుత్వ భూముల కబ్జాలను త్వరలోనే బయటపెడుతామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టోని మాట్లాడారు. కేకే.మహేందర్‌రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు లేదన్నారు. కేసులు పెట్టించి ఇబ్బదులకు గురిచేసే సంస్కృతి కేకే.మహేందర్‌రెడ్డికి లేదని, గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అక్రమంగా కాంగ్రెస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టించిందని దుయ్యబట్టారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, నాయకులు లింగాల భూపతి, గుండుక మహేశ్, బైరినేని రాము, ఆసాని సత్యనారాయణ రెడ్డి, పొన్నాల పరుశురాం, అరెపల్లి బాలు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: బీఆర్‌ఎస్ నేతలు అధికారం కోల్పోయి అసహనంతో అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడే విధానం మార్చుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను, నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. నాయకులు ఎడబోయిన ప్రభాకర్, రాజుగౌడ్, రాజవీర్, రాంచంద్రారెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అసత్య ఆరోపణలు మానుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్ అరెస్ట్‌పై ఆగయ్య చేసిన ఆరోపణలను నర్సయ్య ఖండించారు. నాయకులు రాంరెడ్డి, లింగంగౌడ్, నంది కిషన్, మల్లారెడ్డి, బాబు, గుర్రం రాములు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: కక్ష సాధింపు చర్యలు కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే లేదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉండి సహజ వనరులను దోచుకున్న బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేస్తుంటే తమ బండారం బయట పడుతుందోనని జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జిందం చక్రపాణి భయపడుతాన్నారన్నారు. పట్టణాధ్యక్షుడు రాజు, ఏఎంసీ వైస్‌చైర్మన్ రాంరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, కొండల్‌రెడ్డి, అంజనేయులు, కుమార్, సత్తయ్య, నరేశ్ తదితరులున్నారు.

విద్యార్థులకు అవగాహన



విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు

గంభీరావుపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవ కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. వాతావరణ కాలుష్యం, నియంత్రణపై అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకుడు వాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధర్మపురి, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ శ్రావణ్‌కుమార్, అధ్యాపకులు భిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్, శైలజ, భార్గవి, దీపిక, మహేశ్ పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన



వీర్నపల్లి : అవగాహన కల్పిస్తున్న అటవీశాఖ అధికారులు

గంభీరావుపేట: మండలంలోని గోరింటాలలో ఫారెస్ట్ అధికారులు సోమవారం అటవీ చట్టాలపై అవగాహన కల్పించారు. అటవీలో వ్యాపించే మంటలు నివారించడం, వన్యప్రాణుల సంరక్షణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డెప్యూటీ రేంజ్ ఆఫీసర్ అంజలి, బీట్ ఆఫీసర్ రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్ల, బాబాయ్ చెరువుతండా, రంగంపేట, ఎర్రగడ్డ తండా, కంచర్ల, రాసిగుట్ట తండా, లొద్ది తండా గ్రామాల్లోని అడవుల్లో అగ్ని ప్రమాదాలు, వన్యప్రాణుల రక్షణలపై అటవీశాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అగ్ని ప్రమాదా లు జరగాడానికి గల కారణాలు, వన్యప్రాణుల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీర్నపల్లి, గొల్లపల్లి, అల్మాస్‌పూర్ సెక్షన్ పరిధిలోని అటవీ అధికారులు రంజిత్, సక్కరం, పద్మలత, సతీశ్ బేస్‌క్యాంపు సిబ్బంది, పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **నేటినుంచి యోగా శిక్షణ తరగతులు**

సిరిసిల్లకల్చరల్: ఆదియోగి యోగా సాధనాలయం ఆధ్వర్యంలో మంగళవారం నుంచి యోగాశిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యోగాచార్యుడు ఉప్పల శ్రీనివాస్ తెలిపారు. పాత బస్టాండ్‌లోని ఆర్యవైశ్య భవనంలో ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు తరగతులుంటాయన్నారు. ఆసక్తి గలవారు 95508 69890, 9177228502 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

● **యోగాతో సంపూర్ణ ఆరోగ్యం**

ఎల్లారెడ్డిపేట: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, యోగా శిక్షణ తరగతులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని యోగా శిక్షకుడు కృష్ణ, నిర్వాహకులు దుంపెన రమేశ్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా శిక్షణ తరగతులు ప్రారంభించారు.

● **దరఖాస్తుల ఆహ్వానం**

బోయినపల్లి: మండలకేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో సాంఘికశాస్త్రం సీఆర్టీ అతిథి ఉపాధ్యాయులుగా పని చేసేందుకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌వో మంద లింగవ్వ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ పోస్టు ప్రస్తుత విద్యాసంవత్సరానికి మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హతలు గల అభ్యర్థులు మూడ్రోజుల గడువులోగా తమ దరఖాస్తులను కేజీబీవీ పాఠశాలలో అందించాలని కోరారు.

● **విద్యార్థులకు అభినందన**

గంభీరావుపేట: మండలస్థాయి గణిత ప్రతిభ పరీక్షలో దమ్మన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. మొదటి స్థానంలో పొన్నాల వినీల, మూడో స్థానంలో దొబ్బ మనోహర్ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు రాజు, నారాయణ, సంపత్‌కుమార్, కొమురయ్య, కవిత, విజశ్రీ అభినందించారు.

● **సన్మానం**

వేములవాడరూరల్: వేములవాడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా ఎన్నికైన రొండి రాజును ఘనంగా సన్మానించారు. రూరల్ పార్టీ కార్యాలయంలో సోమవారం సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలుక ప్రభాకర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ఆదిల్ పాషా, బూత్ అధ్యక్షుడు హరినందన్‌రెడ్డి, ఈసంపల్లి పర్శరాములు ఘనంగా సత్కరించారు.

● **సమస్యల పరిష్కారానికి చొరవచూపాలి**

బోయినపల్లి: పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని ధర్మసమాజ్ పార్టీ (డీఎస్పీ) ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కాలె నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. విద్య, వైద్యం, ఉపాధి, భూమి తదితర సౌకర్యాలు అందేలా చూడాలన్నారు. మండల ఇన్‌చార్జి బాబు, మండల అధ్యక్షుడు సురేశ్, విక్రమ్, తదితరులున్నారు.

● **ప్రజాపాలన విజయోత్సవాలు**

తంగళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో కార్యాలయంలో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను సన్మానించారు. రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

● **విజయవంతం చేయాలి**

కోనరావుపేట: మంగళవారం నిర్వహించనున్న దివ్యాంగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వికలాంగుల సంఘం బాధ్యులు ఎల్లె రవీందర్‌రెడ్డి, పల్లం లింగయ్య, సిద్రం నర్సయ్య కోరారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో ఉదయం 11 గంటలకు ర్యాలీ, సమావేశం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాలకు అన్ని గ్రామాల దివ్యాంగులు హాజరుకావాలని కోరారు. వారి వెంట మాందాల సుధాకర్ తదితరులున్నారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
సిరిసిల్ల : రఘు - 7331119957
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా :
9951602934, 9010610963
Office mail : knrjagati@gmail.com